RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషణ నేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 334 | ఆదివారం 15 మార్చి 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



కేంద్ర మంత్రి బండి సంజయ్ చేపట్టిన 'అంజన్న ఆశీర్వాద' పాదయాత్రలో అనుకోని సంఘటన చోటుచేసుకుంది. రామడుగు మండలం కోనరావుపేట ప్రాంతంలో యాత్ర సాగుతుండగా డ్రోన్ కెమెరా ద్వారా ఫుటేజ్ తీసేందుకు కార్యకర్తలు ప్రయత్నించారు. ఈక్రమంలో చెట్టుకు ఉన్న తేనెతుట్టెకు డ్రోన్ తగిలింది. దీంతో ఒక్కసారిగా తేనెటీగలు పైకి లేచి దాడి చేశాయి.

వివరాలు 2లో..



వన్యప్రాణుల సంరక్షణకు నిలయమైన కవ్వాల్ టైగర్ రిజర్వ్( పరిధిలో దారుణం చోటు చేసుకుంది. జిల్లాలోని తాళ్లపేట రేంజ్ అటవీ ప్రాంతంలో ఒక చిరుత పులి( అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఈ ఘటన అటవీ శాఖ వర్గాల్లో కలకలం రేపింది.

## యుద్ధం ఎఫెక్ట్‌పై భయాందోళనలు

# సృష్టిస్తున్న కాంగ్రెస్...

- రక్షణ, శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- దేశ ప్రయోజనాల పరిరక్షణలో కాంగ్రెస్ మరోసారి విఫలం
- మోదీని దూషించడమే పనిగా పెట్టుకుంది
- అభివృద్ధిలో వెనుకబడిన వారికి ప్రాధాన్యత
- అస్సాంలో ప్రధానమంత్రి మోదీ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అస్సాంలోని సిల్చార్‌లో శనివారం నాడు పర్యటించారు. రూ.23,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభిం చారు. రూ.22,864 కోట్లతో సిల్చార్-మేఘాలయలోని షిల్లాంగ్ మధ్య నిర్మించనున్న యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, మధ్యప్రాచ్యంలో యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. అయితే ఇందుకు భిన్నంగా ఏమాత్రం బాధ్యతలేని విపక్షంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని ఆరోపించారు. అస్సాం ప్రజలను హింస, ఉగ్రవాదం వైపు కాంగ్రెస్ తప్పుదారి పట్టించిందని, అయితే ఇవాళ రాష్ట్రంలో సమృద్ధిగా అవకాశాలు ఉన్నాయని అన్నారు.

పేజీ 2లో






## టాంజానియాకు టెక్నాలజీ

# సహకారం.. ముందుకొచ్చిన తెలంగాణ

టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సర్కార్( గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిజిటల్ ఎకానమీగా మారాలన్న టాంజానియా లక్ష్యానికి సాంకేతిక సహకారం అందించడానికి తెలంగాణ ముందుకు వచ్చింది. టాంజానియా ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఐటీ, టూరిజం, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు.



# కేంద్రమంత్రి అన్నపూర్ణా దేవితో మంత్రి సీతక్క భేటీ..

కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవితో రాష్ట్ర మంత్రి సీతక్క( ఈరోజు(శనివారం) భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మహిళలు, బాలికల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు.

వార్త 2లో

## ఇరాన్ - ఇజ్రాయిల్ యుద్ధం:

# 13 అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దు

మిడిల్ ఈస్ట్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు మన హైదరాబాద్ ప్రయాణి కులపై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఇరాన్ - ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావంతో 13 అంతర్జాతీయ సర్వీసులు రద్దు అయ్యాయి. హైదరా బాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వెళ్లాల్సిన పలు అంతర్జాతీయ విమానాలు ఈరోజు (శనివారం) రద్దు అయ్యాయి.



వార్త 2లో

## రైతులు ధైర్యంగా ఆయిల్ పామ్

# పంట వేయండి

రైతులకు పెట్టుబడి, ఎరువులు అన్నీ ఇస్తున్నాం అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తన తోటలో అనేక పంటలు పండిస్తున్నానని అన్నారు. రూ.300 కోట్ల వ్యయంతో అత్యాధునిక హంగులతో నిర్మించిన ఫ్యాక్టరీని మంత్రులు పరిశీలించారు. సిద్దిపేటలో నర్మెట్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ సందర్శించారు. ఈ నెల 22న సిఎం రేవంత్ రెడ్డి ఫ్యాక్టరీ ప్రారంభించనున్నారు.



వార్త 2లో




# వంటగ్యాస్ కొరత ఎఫెక్ట్.. తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం



# దేశంలో గ్యాస్ కొరత లేదు : రామచందర్ రావు

**హైదరాబాద్:**

మన దేశంలో మాత్రం గ్యాస్ ధరలు పెరగలేదని బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. యుద్ధం వల్ల అనేక దేశాల్లో గ్యాస్ ధరలు పెరిగాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేశంలో గ్యాస్ కొరత లేదని, గ్యాస్ కొరతను కావాలనే సృష్టిస్తున్నారని రామచందర్ రావు విమర్శించారు. సామాన్యుడికి ఇబ్బందులు లేకుండా ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్యాస్ ధరలను నియంత్రణలో పెట్టిందని, గతంలో గ్యాస్ ధరలు రూ.1,200 ఉంటే.. మోడీ ప్రభుత్వం రూ.900 చేసిందని తెలియజేశారు. అబద్ధాలతో ప్రజలను భయపెడుతున్నారని అన్నారు. మూసీ పునరుజ్జీవానికి రూ.7 వేల కోట్లు అంటున్నారని, మూసీ ప్రాజెక్టుకు బిజెపి వ్యతిరేకం కాదని, మూసీలో పడే డ్రైనేజీ నీటిని ఎలా ఆపుతారని.. 50 మీటర్ల బఫర్ జోన్ అనేది అవసరం లేదని అన్నారు. మనజాతిపిత విగ్రహానికి 100 ఎకరాలు కావాలా? అని ప్రశ్నించారు. ఎవరికీ నష్టం లేకుండా సబర్మతి ప్రాజెక్టు పూర్తి చేశామని రామచందర్ రావు పేర్కొన్నారు.

# యుద్ధం ఎఫెక్ట్‌పై భయాందోళనలు సృష్టిస్తున్న కాంగ్రెస్...

**రక్షణ, శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**దేశ ప్రయోజనాల పరిరక్షణలో కాంగ్రెస్ మరోసారి విఫలం**

**మోదీని దూషించడమే పనిగా పెట్టుకుంది**

**అభివృద్ధిలో వెనుకబడిన వారికి ప్రాధాన్యత**

**అస్సాంలో ప్రధానమంత్రి మోదీ**

సిల్చార్:అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అస్సాంలోని సిల్చార్‌లో శనివారం నాడు పర్యటించారు. రూ.23,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభిం చారు. రూ.22,864 కోట్లతో సిల్చార్–మేఘాలయలోని షిల్లాంగ్ మధ్య నిర్మించనున్న యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, మధ్యప్రాచ్యంలో యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. అయితే ఇందుకు భిన్నంగా ఏమాత్రం బాధ్యతలేని విపక్షంగా




కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని ఆరోపించారు. అస్సాం ప్రజలను హింస, ఉగ్రవాదం వైపు కాంగ్రెస్ తప్పుదారి పట్టించిందని, అయితే ఇవాళ రాష్ట్రంలో సమృద్ధిగా అవకాశాలు ఉన్నాయని అన్నారు. 'ఇవాళ ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి. దేశ ప్రజలపై ఆ ప్రభావం తగ్గించడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. వారి రక్షణ, శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని ఆశిస్తాం. అయితే దేశ ప్రయోజనాల పరిరక్షణలో కాంగ్రెస్ మరోసారి విఫలమైంది. దేశంలో భయాందోళనలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది. మోదీని దూషించడమే పనిగా పెట్టుకుంది. అంతర్జాతీయంగా భారత్ శీఘ్ర అభివృద్ధిని సాధించడం కొన్ని శక్తులకు ఇష్టంలేదు. అలాంటి శక్తుల చేతిలో కాంగ్రెస్ కీలుబొమ్మగా మారింది' అని మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

### విజన్ లేని కాంగ్రెస్

కాంగ్రెస్ పార్టీకి అస్సాం గురించి కానీ, దేశం గురించి కానీ ఎలాంటి విజన్ లేదని మోదీ తప్పుపట్టారు. మోదీని దూషించడం, అబద్ధాలు, వదంతుల ప్రచారంతో ప్రజలను తప్పుదారి పట్టించడమే ఆ పార్టీకి తెలుసునని అన్నారు. బీజేపీ ప్రభుత్వం యువతకు అనేక అవకాశాలు కల్పించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆలోచనలు ఎక్కడ ఆగిపోతాయో, అక్కడి నుంచే తమ పని ప్రారంభమవుతుందని, అభివృద్ధిలో వెనుకబడిన వారికి ప్రాధాన్యత ఇవ్వడమే బీజేపీ ప్రధాన మంత్రమని చెప్పారు.

## బండి సంజయ్ పాదయాత్రలో తేనెటీగల దాడి

కరీంనగర్, అన్వేషనేత్రం ప్రతినిధి

కేంద్ర మంత్రి బండి సంజయ్ చేపట్టిన 'అంజన్న ఆశీర్వాద' పాదయాత్రలో అనుకోని సంఘట న చోటుచేసుకుంది. రామడుగు మండలం కోనరావుపేట ప్రాంతంలో యాత్ర సాగుతుండగా డ్రోన్ కెమెరా ద్వారా ఫుటేజ్ తీసేందుకు కార్యకర్తలు ప్రయత్నించారు. ఈక్రమంలో చెట్టుకు ఉన్న తేనెతుట్టెకు డ్రోన్ తగిలింది. దీంతో ఒక్కసారిగా తేనెటీగలు పైకి లేచి దాడి చేశాయి. వెంటనే బండి సంజయ్, ఆయన సిబ్బంది అప్రమత్తమయ్యారు. తేనెటీగల దాడితో యాత్రలో పాల్గొన్న కార్యకర్తలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.తేనెటీగల దాడిలో నలుగురు బీజేపీ కార్యకర్తలు గాయపడ్డారు. వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ ఘటనతో పాదయాత్రకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది. అనంతరం తిరిగి మొదలైంది. బండి సంజయ్ చేపట్టిన 'అంజన్న ఆశీర్వాద' యాత్ర కరీంనగర్ నుంచి కొండగట్టు అంజన్న ఆలయం వరకు సాగనుంది. మొత్తం 40 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగనుంది. ఈరోజు సాయంత్రానికి కొండగట్టుకు బండి సంజయ్ పాదయాత్రగా చేరుకోనున్నారు.

## కవ్వాల్ టైగర్ జోన్‌లో విషాదం.. చిరుత పులి మృతి.. ముగ్గురు వేటగాళ్ల అరెస్ట్

మంచిర్యాల, అన్వేషనేత్రం ప్రతినిధి

వన్యప్రాణుల సంరక్షణకు నిలయమైన కవ్వాల్ టైగర్ రిజర్వ్( పరిధిలో దారుణం చోటు చేసుకుంది. జిల్లాలోని తాళ్లపేట రేంజ్ అటవీ ప్రాంతంలో ఒక చిరుత పులి( అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఈ ఘటన అటవీ శాఖ వర్గాల్లో కలకలం రేపింది. గత కొన్ని రోజులుగా అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న చిరుత కనిపించకపోవడంతో అప్రమత్తమైన అటవీ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో తాళ్లపేట రేంజ్ పరిధిలో చిరుత కళేబరాన్ని గుర్తించారు. ఈ ఘటనపై అటవీశాఖ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇది వేటగాళ్ల పనిగా ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు.దర్యాప్తులో భాగంగా అటవీ శాఖ ప్రత్యేక బృందాలు, అనుమానితుల కదలికలపై నిఘా పెట్టారు. పక్కా సమాచారంలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి చిరుత గోర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వన్యప్రాణుల అవయవాల స్మగ్లింగ్ ముఠాతో వీరికి ఏవైనా లింకులు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం షెడ్యూల్–1 జాబితాలో ఉన్న చిరుతను వేటాడడం తీవ్రమైన నేరం. పట్టుబడిన నిందితులపై కఠినమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

## టాంజానియాకు టెక్నాలజీ సహకారం.. ముందుకొచ్చిన తెలంగాణ

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సర్కార్( గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిజిటల్ ఎకానమీగా మారాలన్న టాంజానియా లక్ష్యానికి సాంకేతిక సహకారం అందించడానికి తెలంగాణ ముందుకు వచ్చింది. టాంజానియా ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఐటీ, టూరిజం, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు. డిజిటల్ గవర్నెన్స్, స్టార్టప్ ఇన్నోవేషన్ ఎకోసిస్టం అభివృద్ధిపై సహకారం పెంచాలని ఇరు పక్షాలు అంగీకరించాయి. టాంజా నియాలో ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్ ఏర్పాటు చేసే అవకాశాలపై అధ్యయనం చేయనున్నారు. తెలంగాణ 'మీ సేవ' మోడల్ ద్వారా పౌర సేవల డెలివరీ విధానంపై మార్గదర్శకత్వం అందించాలని సమావేశంలో నిర్ణయించారు. 'వీ హబ్' ) ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం కల్పించే అంశంపై చర్చించారు. స్కిల్లింగ్, రీ–స్కిల్లింగ్, అప్ – స్కిల్లింగ్ రంగాల్లో కూడా సహకారం అందించాలని సమావేశంలో నిర్ణయంచారు. 'త్వరలో తెలంగాణతో ఎంవోయూ కుదుర్చుకుంటాం. ఈ భాగస్వామ్యం రెండు దేశాల మధ్య సాంకేతిక, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది' అని టాంజానియా మంత్రి ప్రకటించారు.

## ఇరాన్ - ఇజ్రాయిల్ యుద్ధం: 13 అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దు

హైదరాబాద్,

మిడిల్ ఈస్ట్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు మన హైదరాబాద్ ప్రయాణి కులపై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఇరాన్ – ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావంతో 13 అంతర్జాతీయ సర్వీసులు రద్దు అయ్యాయి. హైదరా బాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వెళ్లాల్సిన పలు అంతర్జాతీయ విమానాలు ఈరోజు (శనివారం) రద్దు అయ్యాయి. మిడిల్ ఈస్ట్‌లో ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో ప్రయాణికుల భద్రతా కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎయిర్‌పోర్ట్ అధికారులు వెల్లడించారు.

### రద్దయిన విమానాల వివరాలిలా..

మిడిల్ ఈస్ట్ దేశాల్లో యుద్ధ వాతావరణం కారణంగా ఆయా దేశాల ఎయిర్ స్పేస్ (వాయు మార్గం) తాత్కాలికంగా మూసివేశారు. ఇరాన్ – ఇజ్రాయిల్ మధ్య కొనసాగుతున్న దాడులు, ప్రతిదాడుల వల్ల అంతర్జాతీయ ఎయిర్ ట్రాఫిక్ పూర్తిగా ప్రభావితమైంది. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని విమానయాన సంస్థలు ఈ నిర్ణయాన్ని తీసుకున్నాయి. ప్రధానంగా ఈ




దేశాలకు వెళ్లాల్సిన విమానాలు నిలిచిపోయాయి. యూఏఈ, ఖతార్, కువైట్, సౌదీ అరేబియా, ఇరాన్, ఇజ్రాయిల్ విమానాలు రద్దు అయ్యాయి.

### ప్రయాణికుల కోసం సూచనలు..

విమానాల రద్దుతో ఎయిర్‌పోర్ట్‌లో వేచి ఉన్న ప్రయాణికులకు అధికారులు కొన్ని కీలక సూచనలు చేశారు. ప్రయాణికులు మీ విమానానికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి సంబంధిత ఎయిర్‌లైన్స్ అధికారిక వెబ్‌సైట్‌ను చూడాలని తెలిపారు. టికెట్ రీ–బుకింగ్ లేదా రీ–రూటింగ్ కోసం ఎయిర్‌లైన్ ప్రతినిధులతో మాట్లాడాలని అన్నారు. మిడిల్ ఈస్ట్‌లో పరిస్థితులు ఎప్పటికప్పుడు మారుతున్నాయని... ప్రయాణికులు విమానాశ్రయానికి బయలుదేరే ముందే తమ విమాన సమయాలను ఒకసారి సరిచూసుకోవాలని అధికారులు సూచించారు.

## కేంద్రమంత్రి అన్నపూర్ణా దేవితో మంత్రి సీతక్క భేటీ..

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవితో రాష్ట్ర మంత్రి సీతక్క( ఈరోజు(శనివారం) భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మహిళలు, బాలికల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. నిర్భయ నిధి కింద కేంద్ర ప్రభుత్వం మహిళలు, బాలికల కోసం సమ్మిళిత నగరాలు కార్యక్రమాన్ని చేపట్టింది. నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాలను ఎంపిక చేసింది. ఈ జాబితాలో తెలంగాణ నుంచి ములుగు జిల్లాను ఎంపిక చేయడంపై మంత్రి సీతక్క ఆనందం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. నిర్భయ నిధి కింద ములుగు జిల్లాకు రూ.10 కోట్లు విడుదల చేస్తున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లల సంరక్షణ కోసం గ్రామాల్లో క్రెష్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం క్రెష్ సెంటర్ వర్కర్లకు రూ.5,000 మాత్రమే వేతనం ఉండటంతో సిబ్బంది కొరత ఏర్పడుతోందని.. దీంతో వేతనాలు పెంచాలని కేంద్రమంత్రిని కోరినట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రతిపాదనపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని మంత్రి పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబాల ఆర్థికాభివృద్ధికి క్రెష్ సెంటర్లు చాలా అవసరమని సీతక్క వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 1,000 క్రెష్ సెంటర్లు పనిచేస్తున్నాయని.. తక్కువ వేతనాల కారణంగా సిబ్బంది కొరత ఉందని తెలిపారు. త్వరలో రాష్ట్రంలో 15,000 అంగన్వాడీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 2,000 అంగన్వాడీ భవనాల నిర్మాణం చేపడుతున్నామని, అంగన్వాడీ మౌలిక వసతుల కోసం బడ్జెట్‌లో రూ.100 కోట్లు కేటాయించామని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పాలతో పాటు త్వరలో బ్రేక్‌ఫాస్ట్ కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రిటైర్డ్ అంగన్వాడీ టీచర్లకు రూ.2 లక్షల వరకు బెనిఫిట్లు అందిస్తున్నామని.. కేంద్రం నుంచి అంగన్వాడీ వేతనాల్లో పెంపు అవసరమని మంత్రి సీతక్క వెల్లడించారు.

## రైతులు ధైర్యంగా ఆయిల్ పామ్ పంట వేయండి: తుమ్మల

హైదరాబాద్:

రైతులకు పెట్టుబడి, ఎరువులు అన్నీ ఇస్తున్నాం అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తన తోటలో అనేక పంటలు పండిస్తున్నానని అన్నారు. రూ.300 కోట్ల వ్యయంతో అత్యాధునిక హంగులతో నిర్మించిన ఫ్యాక్టరీని మంత్రులు పరిశీలించారు. సిద్ధిపేటలో నర్మెట్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ సందర్శించారు. ఈ నెల 22న సిఎం రేవంత్ రెడ్డి ఫ్యాక్టరీ ప్రారంభించనున్నారు. ప్రోసెసింగ్ పరిశీలన ట్రయల్ రన్ లో భాగంగా నడుస్తుందని, ప్రోసెసింగ్ యూనిట్ గంటకు 30 టన్నుల సామర్థ్యంతో పనిచేయనుందని అన్నారు. ఈ సందర్భంగా సిద్ధిపేట జిల్లాలో ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆయిల్ పామ్ టన్ను ధర రూ. 20 వేలకు పైగా పెంచామని చెప్పారు. రైతులు ధైర్యంగా ఆయిల్ పామ్ పంట వేయండి అని.. ఆయిల్ పామ్ తో పాటు ఇతర పంటలను మధ్యలోవేసుకోవచ్చునని తుమ్మల సూచించారు. ఆయిల్ పామ్ పంటకు నీటి సమస్య, మార్కెట్ సమస్య లేదని, అన్ని విధాల రైతులకు లాభాలు ఇచ్చే పంట అని తెలియజేశారు. గ్యారెంటీగా ఆదాయాన్ని ఇచ్చే ఆయిల్ పామ్ అని.. నర్మెట్టలో రైతు మేలా నిర్వహిస్తామని అన్నారు. రాష్ట్రంలో ఆయిల్ పామ్ కు అనువైన 20 లక్షల ఎకరాల భూమి ఉందని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## వంటగ్యాస్ కొరత ఎఫెక్ట్.. తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో వంటగ్యాస్ సంక్షోభం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా పలు నగరాల్లో హోటళ్లు, రెస్టారెంట్లు తాత్కాలికంగా మూతపడ్డాయి. వంటగ్యాస్ కొరత నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి స్టాలిన్ అధ్యక్షతన సీనియర్ అధికారులు సమావేశమై పలు నిర్ణయాలు తీసుకున్నారు.టీస్టాళ్లు, హోటళ్లు, రెస్టారెంట్లు, క్లౌడ్ కిచెన్ సహా ఆహార తయారీ కేంద్రాలు ఏవైనా ఎల్పీజీకి బదులుగా ఎలక్ట్రిక్ స్టౌవ్‌లను ఉపయోగిస్తే ఒక యూనిట్ విద్యుత్‌పై రూ.2 సబ్సిడీ అందించనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. వాణిజ్య సిలిండర్ల కొరత తీవ్రంగా ఉంది. ఈ క్రమంలో వంటగ్యాస్ కొరత తీవ్రత తగ్గేవరకు సబ్సిడీ వర్తిస్తుందని వెల్లడించారు.

## ఖర్గ్ ఐలాండ్‌పై దాడి... అమెరికాకు ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

ఖర్గ్ ఐలాండ్‌పై అమెరికా దాడి నేపథ్యంలో, ఇరాన్ అగ్రరాజ్యానికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఈ దాడిని తాము తీవ్రంగా పరిగణిస్తున్నామని తెలిపింది. దీనికి ప్రతీకారం తప్పనిసరిగా తీర్చుకుంటామని అమెరికాను హెచ్చరించింది. అమెరికాతో సంబంధం ఉన్న చమురు కంపెనీలపై దాడులు తప్పవని తెలిపింది. చమురు కంపెనీల మౌలిక సదుపాయాలను బూడిద కుప్పలుగా మారుస్తామని ప్రకటించింది.ఖర్గ్ ఐలాండ్‌పై అమెరికా దాడిని ధృవీకరించిన ఇరాన్, చమురు మౌలిక సదుపాయాలకు మాత్రం ఎలాంటి నష్టం జరగలేదని తెలిపింది. ఈ దాడిపై ఇరాన్ సాయుధ దళాల కార్యాలయం ప్రతినిధి ఒక ప్రకటనలో స్పందించారు. తమ చమురు మౌలిక సదుపాయాలపై జరిగిన దాడిని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో అమెరికాతో సంబంధం ఉన్న మౌలిక సదుపాయాలను తుడిచిపెట్టేస్తామని హెచ్చరించారు.ఖర్గ్ ఐలాండ్... చమురుకు సంబంధించి ఇరాన్‌కు వ్యూహాత్మక హబ్. ఇరాన్ నుంచి ఎగుమతి అయ్యే దాదాపు 90 శాతం చమురు ఇక్కడే ప్రాసెస్ అవుతుంది. ఇలాంటి స్థావరంపై యూఎస్ సెంట్రల్ కమాండ్ తన ఆదేశాల మేరకు దాడి చేసిందని ట్రంప్ పేర్కొన్నారు. అయితే ఇక్కడి ముడి చమురు సదుపాయాల జోలికి మాత్రం వెళ్లలేదని, కేవలం సైనిక స్థావరాలనే దెబ్బతీశామని చెప్పారు. హోర్ముజ్ జలసంధి వద్ద నౌకలను అడ్డుకుంటే చమురు సదుపాయాలను కూడా లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తామని ట్రంప్ హెచ్చరించారు.

## అప్పర్ కృష్ణా ప్రాజెక్టు: ఏపీపై పోరుకు కర్ణాటక వ్యూహం

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

అప్పర్ కృష్ణా జలాల ప్రాజెక్టు (యూకేపీ) మూడో దశ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేవనెత్తుతున్న అభ్యంతరాలను బలంగా ఎదుర్కొనేందుకు కర్ణాటక సిద్ధమైంది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా, మార్చి 17న ఢిల్లీలో రాష్ట్ర ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నట్లు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, జలవనరుల శాఖ మంత్రి డీకే శివకుమార్ ప్రకటించారు.శనివారం బాగల్‌కోట్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అప్పర్ కృష్ణా ప్రాజెక్టు, దానికి సంబంధించిన భూసేకరణను వ్యతిరేకిస్తూ ఏపీ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందని తెలిపారు. దీనిపై కేంద్రం తమ నుంచి వివరణ కోరిందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో, ఏపీ వైఖరికి వ్యతిరేకంగా తమ వాదనను ఢిల్లీలో బలంగా వినిపిస్తామని శివకుమార్ స్పష్టం చేశారు."ట్రైబ్యునల్ ఆదేశాల మేరకే మాకు కేటాయించిన నీటి వాటాను వినియోగించుకోవడానికి ప్రాజెక్టు పనులు చేస్తున్నాం. ఇప్పటికే సుమారు రూ. 26,000 కోట్ల విలువైన పనులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతానికి ఆల్మట్టి డ్యాం



ఎత్తు పెంచే ఆలోచన లేదు. కేవలం మా వాటా నీటిని వాడుకోవడానికే ప్రయత్నిస్తుంటే, దానికి కూడా ఏపీ అభ్యంతరం చెప్పడం సరికాదు" అని ఆయన అన్నారు.ఇదే సమయంలో, తుంగభద్ర డ్యాం నుంచి కర్ణాటకకు చెందిన సుమారు 30 టీఎంసీల నీరు వృథాగా పోతోందని, ఈ వృథాను అరికట్టేందుకు ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించేందుకు ఏపీ ప్రభుత్వం సహకరించడం లేదని శివకుమార్ ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారంపై చర్చించి, కేంద్రంపై ఒత్తిడి పెంచే వ్యూహాన్ని ఖరారు చేసేందుకు తాను, మంత్రులు హెచ్.కే. పాటిల్, ఎం.బి. పాటిల్, బోసరాజులతో కలిసి మంగళవారం ఢిల్లీకి వెళ్లనున్నట్లు ఆయన వివరించారు. ఢిల్లీలోని కర్ణాటక భవన్‌లో ఎంపీలతో ఈ సమావేశం జరగనుంది.

# విద్యార్థులు ఇష్టం తో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

శ్రీ సాయి త్రివేణి డిగ్రీడపిజీ కళాశాల

కరస్పాండెంట్ పెసర జనార్దన్ రెడ్డి

ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు







సూర్యాపేట, మార్చ్ 14, అన్వేషనేత్రం :

విద్యార్థులు ఇష్టం తో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేయాలని శ్రీసాయి త్రివేణి డిగ్రీడపిజీ కళాశాల కరస్పాండెంట్ పెసర జనార్ధన్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ లో శనివారం శ్రీసాయి త్రివేణి డిగ్రీ,పిజి కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫేర్వెల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య తో ఏ రంగంలోనైనా రాణించవచ్చుని ఆ దిశగా ప్రణాళిక రూపొందించుకొని తల్లి తండ్రులకు, కళాశాల కు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థిని, విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా లక్ష్యాన్ని ఎంచుకోని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. గత 32 సంవత్సరాలుగా సూర్యాపేట పట్టణంలో విద్యారంగంలో సేవలు అందిస్తున్న సంస్థ అని కొనియాడారు. కార్యక్రమంలో శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాల డైరెక్టర్ దిర్శనపు అనీల్ కుమార్, ప్రిన్సిపాల్ తన్నీరు ఉపేందర్, అధ్యాపకులు పరకాల శ్రీనివాస్ రెడ్డి, జక్కి రెడ్డి వెంకట్ రెడ్డి, గంజికుంట్ల గోపీనాథ్, ఉయ్యాల నరసయ్య గౌడ్, బెజవాడ నాగేశ్వరరావు, కట్టంగూరి వెంకట్ గౌడ్,మండల్ రెడ్డి మల్లారెడ్డి, రేగట్టె మల్సూర్, రమేష్, ఆవుల అంజయ్య యాదవ్,రవళి, అధ్యాపకేతర సిబ్బంది కోడి లింగయ్య, ప్రకాష్, పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

మోడీ ప్రభుత్వానికి టి యూ సి ఐ డిమాండ్.

రెండు రోజులపాటు కొనసాగుతున్న టి యూ సి ఐ రాజకీయ శిక్షణా తరగతులు






సూర్యాపేట, మార్చ్ 14, అన్వేషనేత్రం:

రెండు రోజులపాటు జరగనున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ ) రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు శనివారం సూర్యాపేటలోప్రారంభమైనవి టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షులు కే.సూర్యం అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎల్ పద్మ అమరులకు నివాళి సందేశాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా టీయుసీఐ జాతీయ ఉపాధ్యక్షులు వనమాల కృష్ణ ప్రారంభోపన్యాసం చేస్తూ కేంద్రంలోని ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఖండిస్తున్నామన్నారు. మూడవ ప్రపంచ దేశాలపై గుత్తాధిపత్యం కోసం అమెరికా చేస్తున్న కుట్రలకు మోడీ సర్కార్ వత్తాసు పలకడం సిగ్గుచేటన్నారు.మోడీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తున్నదని ఆరోపించారు. అదానీ, అంబానీలకు ఏజెంట్ గా వ్యవహరిస్తున్నదని, కేంద్ర ప్రభుత్వ విధానాలన్నీ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసేలా కొనసాగుతున్నాయన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరించి నిరుద్యోగం పెంచుతుందన్నారు. ప్రజల్లో మత విద్వేషాలను రెచ్చగొట్టి, ఓట్లు సీట్లు దండుకుంటున్నదన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ, ప్రజలను దోచుకుంటున్నదన్నారు. ప్రశ్నించిన వారిపై దేశద్రోహులని ముద్రవేస్తూ, ప్రజాస్వామ్యవాదులను నిర్బంధిస్తున్నదన్నారు. గత 70 ఏళ్ల కాలంలో మోడీ ప్రభుత్వ విధానాలు గత ప్రభుత్వాల కంటే అత్యంత ప్రజా వ్యతిరేకంగా కొనసాగుతున్నాయన్నారు. అందులో భాగంగానే కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నదన్నారు. కార్మిక హక్కులను కాలరాసే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్మికులకు కనీస వేతనాలు 26వేలు, కనీస పెన్షన్ 9వేలు అమలు చేయాలన్నారు. విబిజి రామ్ జి పథకాన్ని రద్దుచేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.సంఘటిత, అసంఘటిత కార్మికులకు ఉద్యోగ, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేసి, ఐక్య ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్, రాజన్న, రామయ్య, హన్మేష్, వెంకటేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శిలు ముత్తెన్న, యాకుబ్ షావలి, ప్రవీణ్ రాష్ట్ర కోశాధికారి కిరణ్,రాష్ట్ర నాయకులు రాజేశ్వర్, సుధాకర్, రాము, మధుసూదన్, పుల్లన్న, నరసింహ, రామ్ లక్ష్మణ్, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గొడ్డలి నర్సన్న, సయ్యద్ హుస్సేన్, లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

7వ వార్డ్ బీ ఆర్ ఎస్ కౌన్సిలర్ ఈద ప్రవీణ్

సూర్యాపేట, మార్చ్14, అన్వేషనేత్రం: మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని బి ఆర్ఎస్ పార్టీ ఏడవ వార్డు కౌన్సిలర్ ఈద ప్రవీణ్ అన్నారు.శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రం ఏడో వార్డు లో మాజీమంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆదేశాల మేరకు ముస్లింలకు స్థానిక కౌన్సిలర్ ఈద ప్రవీణ్ ఆధ్వర్యంలో సహాబా మసీద్ లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ ముస్లిం సోదరులకు పవిత్ర మాసమన్నారు.రంజాన్ మాసంలో ముస్లింలు సూర్యాస్తమయం తర్వాత ఉపవాసాన్ని రోజా విరమించే సాయంత్రపు భోజనాన్ని ఇఫ్తార్ విందు అంటారని,ఇది ఖర్జూరాలు,నీరు లేదా పండ్లతో మొదలై సాంప్రదాయ వంటకాలతో కూడిన రుచికరమైన విందుగా మారుతుందన్నారు.కుటుంబ సభ్యులు,స్నేహితులు సమాజంతో కలిసి భోజనం చేయడం,పరస్పర స్నేహభావం,ఐక్యతను పెంపొందించడం దీని ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మౌల్ సాబ్ మౌలానా అక్రం, కాంట్రాక్టర్ జలీల్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు గౌస్,ధైద కృష్ణ,రఫీ,హుస్సేన్, సాదక్ అలీ సాబ్, అస్సాన్, యాసిన్, యాకూబ్, ఇమామ్, జానపాటి నరి తదితరులు పాల్గొన్నారు.






# మహిళలను ప్రోత్సహించడంలో సింగరేణి ముందు

సింగరేణి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ

సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు



మహిళను ప్రోత్సహించడంలో సింగరేణి సంస్థ ఎప్పుడు ముందుంటుందని సింగరేణి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. పట్టణంలోని ఇల్లందు క్లబ్ లో శనివారం సింగరేణి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఏరియా సేవా అధ్యక్షులు ఎన్ శ్రీవాణి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ, గౌరవ అతిథులుగా సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, డిజిఎం పర్సనల్ అశోక్, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఇతర అతిథులు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వల చేసి, కేక్ కట్ చేసి, వేడుకలు ప్రారంభించారు. అనంతరం ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్ శ్రీవాణి రాధాకృష్ణ మాట్లాడుతూ, అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తే, మహిళలు అన్ని రంగాల్లో మగవారికి దీటుగా రాణిస్తారని తెలిపారు. మహిళలు వివిధ రంగాల్లో సత్తా చాటడం తోపాటు కొన్ని రంగాలను శాసిస్తున్నారని తెలిపారు. అనంతరం ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ, దేశంలో అత్యున్నత పదవి నుండి అన్ని రంగాల్లో మహిళలు సత్తా చాటుతున్నారని తెలిపారు. సింగరేణిలో సైతం మహిళలు అండర్ గ్రౌండ్ తో పాటు అన్ని విభాగాల్లో విధులు నిర్వహిస్తూ రాణిస్తున్నారని, వారికి కావలసిన కనీస వసతులు కల్పించడం తో పాటు పని ప్రదేశాల్లో వారి రక్షణ కోసం తగిన చర్యలు తీసుకొని, వారిని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మహిళలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా పోష్ యాక్ట్ చట్టంపై అవగాహన కోసం నిర్వహించిన పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివై ఫైనాన్స్ మేనేజర్ సరిత, లేడీస్ క్లబ్ కోశాధికారి కవిత, లేడీస్ క్లబ్ సభ్యులు, జిఎం కార్యాలయ సిబ్బంది, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.




# సమస్యల పరిష్కారానికై పోరాటాలకు సిద్ధం

17న నిరసన కార్యక్రమాలు...18 నుండి సేవ్ సింగరేణి జాత

30న జాత ముగింపు, హెడాఫీస్ ఎదుట ధర్నా, ఏప్రిల్ లో సమ్మె

సింగరేణి సమస్యలపై కార్మిక క్షేత్రంలోనే ప్రభుత్వాలను, సింగరేణి యాజమాన్యాన్ని నిలదీయాలన్న ఉద్దేశ్యంతోనే సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు, పోరాటాలకు పిలుపునివ్వడం జరిగిందని యూనియన్ నాయకులు తెలిపారు. సింగరేణి ఏరియాలోని ఏరియా వర్క్ షాప్, కేకే 5 గనిపై శనివారం యూనియన్ ఆధ్వర్యంలో సేవ్ సింగరేణి జాత వాల్ పోస్టర్లను, కర పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, కార్మిక సమస్యల పరిష్కారానికి యూనియన్ ఆధ్వర్యంలో మార్చి 17న అన్ని గనులు, విభాగాలలో ధర్నాలు, నల్ల బ్యాడ్జీల ప్రదర్శనలు, మార్చి 18న శ్రీరాంపూర్ లో సేవ్ సింగరేణి జాత ప్రారంభించి, అన్ని ఏరియాల కార్మికులను చైతన్య పరుస్తూ, మార్చి 30న జాతా ముగింపులో భాగంగా కొత్తగూడెం ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా ఏప్రిల్ నెలలో తలపెట్టిన సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని, ఈ పోరాటాలలో, సమ్మెలో సింగరేణి కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని, జయప్రదం చేయవలసిందిగా కోరారు. సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువైందని కేసీఆర్ ప్రభుత్వం సింగరేణిని దోచుకుందని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు అంతకంటే ఎక్కువగా దోపిడీ చేస్తూ, టెండర్లలో సైతం కమిషన్లు తీసుకుంటూ అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపించారు. సింగరేణికి రావాల్సిన 51 వేలకోట్ల రూపాయల బకాయిలు వెంటనే విడుదల చేయాలని, స్ట్రక్చరల్ సమావేశాలలో ఒప్పుకున్న అంశాలపై ఉత్తర్వులు విడుదల చేయాలని, పెర్క్ పై ఐటీని సింగరేణి సంస్థనే భరించాలని, కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలని, సింగరేణిలో ఖాళీగా ఉన్న పోస్టులను ఇంటర్నల్ కార్మికులతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అందించాలని, తెలంగాణ లోని బొగ్గు బ్లాక్ లను, సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సోమిశెట్టి రాజేశం, కంది శ్రీనివాస్, ఎగ్గటి రాజేశ్వరరావు, పెద్దపల్లి బానయ్య, గాండ్ల సంపత్ కుమార్, గోవిందుల రమేష్, విక్రమ్ సింగ్, వరప్రసాద్, సిద్ధాంత్, హేమచందర్, సాంబ శ్రీకాంత్, కన్నం వేణు, సాధనవేణి ప్రభాకర్, బైరి పోశాలు, రాంరెడ్డి, రమేష్, రాజేందర్ లు పాల్గొన్నారు.



అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# చైనా ఉన్నతిని గుర్తిస్తున్న ప్రపంచం



చైనా, యావత్ ప్రపంచ దేశాలూ అసాధారణమైన పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో సి.పి.ఐ(యం) ప్రతినిధి బృందం చైనాలో పర్యటించింది. ఆరుగురు ప్రతినిధులతో కూడిన మా బృందం సెప్టెంబరు 23 నుండి 30 వరకు ఆ దేశ రాజధాని బీజింగ్‌తో పాటు హుబెయీ, ఝెజియాంగ్ ప్రావిన్స్‌లను సందర్శించింది. నేను 40 ఏళ్ళ క్రితం, 1985లో తొలిసారిగా చైనాలో జరిగిన అంతర్జాతీయ యువజన సదస్సుకు హాజరయ్యాను. ఈ శతాబ్దపు తొలి దశాబ్దంలో మరలా చైనాలో అడుగు పెట్టిన నేను ఆ దేశంలో చోటు చేసుకున్న మార్పులు చూసి ఆశ్చర్యపోయాను. బీజింగ్‌లోని తియాన్మెన్ స్క్వేర్‌లో 'నేషనల్ సెంటర్ ఫర్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్' (జాతీయ కళా ప్రదర్శనా వేదిక) పేరిట భూగర్భంలో నిర్మించిన సాంస్కృతిక రంగస్థల సమాహార వేదిక ఆసియాలోనే అతి భారీ కట్టడంగా పేరొందింది. స్థానికంగా ఈ కాంప్లెక్స్‌ను 'జెయింట్ ఎగ్'గా పిలుచుకుంటారు. అద్భుతమైన శిల్ప కళా నైపుణ్యంతో నిర్మించిన ఈ కాంప్లెక్స్‌లో ఒకేసారి నాలుగైదు భారీ ఇవెంట్లు నిర్వహించుకోవచ్చు. మౌళిక సౌకర్యాల అభివృద్ధిలోని సృజనాత్మకత, సాంస్కృతిక వైభవాలకు ఇది అద్దం పడుతుంది. గతంలో పర్యటించి నప్పుడు ఇక్కడ చుట్టు పక్కల పరికిస్తూ ఉండిపోయాను. ఈసారి మాత్రం వయోలిన్, గిటార్‌ల వీనుల విందైన కచేరీని అస్వాదించాం. 2021 నాటికి చైనా కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వందేళ్ళు అయ్యింది. ఈ శత వార్షిక సంబరాల్లో భాగంగా చైనా కమ్యూనిస్టు పార్టీ అమలు చేసిన భారీ ప్రజా సంక్షేమ కార్యక్రమాన్ని యావత్ ప్రపంచం ఆసక్తిగా గమనిస్తున్నది. ప్రపంచబ్యాంకు నిర్వచనం ప్రకారం దారిద్యరేఖకు దిగువన ఉన్న 80 కోట్ల ప్రజానీకాన్ని చైనా పైకి తీసుకు వచ్చింది. ఈ స్ఫూర్తితోనే కేరళలో సి.పి.ఐ(యం) నాయకత్వాన ఉన్న వామపక్ష ప్రజాతంత్ర ప్రభుత్వం కూడా దుర్భర దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజలను పైకి తీసుకురావడానికి వివిధ అభ్యుదయ కార్యక్రమాలను అమలు చేసిన తీరును గుర్తు చేసుకోవడం సందర్భోచితమని భావిస్తున్నాను. ఈ ఏడాది నవంబర్ నాటికి మన దేశంలో దుర్భర పేదరికాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా కేరళ నిలుస్తుంది. చైనా కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాల సందర్భంగా ఈ ఏడాది జులై 15న బీజింగ్‌లో ఒక మ్యూజియమ్ ఏర్పాటు చేశారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఒక దేశ చరిత్రను, పార్టీ చరిత్రను సునిశితంగా ఎలా ప్రదర్శించవచ్చనే దానికి మ్యూజియమ్‌ను ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. చైనా కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిన కాలం నుండి ఆధునిక కాలం వరకూ వందేళ్ళ సుదీర్ఘ ప్రయాణంలో సాధించిన విజయాలను కళ్ళకు కట్టినట్లు డిజిటల్ రూపంలో ప్రదర్శించారు. చైనాను సామ్రాజ్యావాద, వలస పాలన నుండి విముక్తి చేసేందుకు సాగించిన పోరాటాన్ని, వివిధ దశలలో అనుసరించిన వ్యూహాలను, ఎత్తుగడలను ఆది నుండి తుది వరకు సచిత్ర రూపంలో ప్రదర్శించారు. మావో జెడాంగ్ నాయకత్వం కుమింటాంగ్‌తో పొత్తు, 1927 తర్వాతి కాలం నాటి చీలిక, పోరాటాలు, లాంగ్ మార్చ్, ఆశేష త్యాగాలు, సమరశీల పోరాటాల ద్వారా సాధించిన విప్లవ విజయం, డెంగ్ జియావో పింగ్ నాయకత్వాన చేపట్టిన ఆధునీకరణ చర్యలు, జియాంగ్ జెమిన్, హుజింటావో నాయకత్వాన కొనసాగిన ఆధునీకరణ పర్వం, 2012 నుండి సీ జిన్‌పింగ్ నాయకత్వాన పార్టీ, దేశం పురోగమిస్తున్న వర్తమాన దశను ఇందులో పొందుపరిచారు. ఈ మ్యూజియంలో 4,548 వస్తువులను ప్రదర్శనకు ఉంచారు. కార్ల్‌మార్క్స్ బ్రసెల్స్ నోట్‌బుక్, చైనా రిపబ్లిక్‌ను ప్రకటించిన రోజున మావో ధరించిన కోటు, టోపీ, మావో చేతి రాత ప్రతులు, కమ్యూనిస్టు ప్రణాళికను చెన్ వాంగ్టూ చైనా భాషలోకి అనువదించిన ప్రతి, లాంగ్ మార్చ్ సందర్భంగా ధరించిన బెల్ట్‌లు, చైనా సైన్యం అమెరికా 31వ పదాతి దళాన్ని ఓడించి కైవసం చేసుకున్న అమెరికన్ జాతీయ జెండా వంటివి చూశాం. మా పర్యటన సందర్భంగా అనేక ద్వైపాక్షిక చర్యలు చోటు చేసుకున్నాయి. అన్నింటిలోకి చైనా కమ్యూనిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు 'లీ షులేరు' నాయకత్వాన ఉన్న ప్రతినిధి బృందంతో సాగిన చర్యలు ప్రముఖమైనవి. చైనా కమ్యూనిస్టు పార్టీ సి.పి.ఐ.(యం), ఇరు పార్టీల మధ్య ఉన్న దీర్ఘకాలిక ధృఢ సంబంధాలను కొనసాగించాలన్న అభిప్రాయం ఈ చర్చల్లో వచ్చింది. ట్రంప్ అధ్యక్షతన అమెరికా ప్రపంచ దేశాల మీద, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దక్షిణాది దేశాల మీద తన ఆధిపత్యాన్ని రుద్దడానికి సాగిస్తున్న ప్రయత్నాలను ఇరు పార్టీలూ గమనంలో ఉంచుకుని, ఈ ప్రయత్నాలను నిలవరించడానికి భుజం భుజం కలిపి నిలబడాలన్న ఏకాభిప్రాయానికి వచ్చాయి. ఈ సందర్భంగా తియాంజిన్‌లో జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్స్ సదస్సుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ హాజరైన విషయాన్ని గమనంలోకి తీసుకున్నది. భారత్ %-% చైనా దేశాల మధ్య రాయబార సంబంధాలు నెలకొని 75 ఏళ్లు కావొస్తున్న సందర్భం ఇది. షాంఘై కోఆపరేషన్ వేదికతో పాటు బ్రిక్స్ కూటమిలో కూడా రెండు దేశాలూ వాటి వంతు పాత్ర పోషిస్తున్నాయి. రాబోయే కాలంలో భారత్, చైనాలు వంతుల వారీగా బ్రిక్స్ అధ్యక్ష స్థానాన్ని నిర్వహించనున్నాయి. భారత్ %-% చైనాలు చర్చల ద్వారా రెండు దేశాల మధ్య నెలకొన్న సమస్యలు పరిష్కరించుకోవాలని చైనా కమ్యూనిస్టు పార్టీ సిపిఐ(ఎం) ప్రతినిధి బృందాలు అభిప్రాయపడ్డాయి. రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడడం ఇరు దేశాలకూ లాభదాయకం కావడంతో పాటు ప్రపంచ శాంతికి, ఆర్థిక ప్రగతికి తోడ్పడుతుంది

# మరోసారి ఉద్యోగులపై వేటు వేయనున్న అమెజాన్

వాషింగ్టన్ :

ప్రముఖ ఇ - కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. హ్యూమన్ రీసోర్స్ (హెచ్‌ఆర్) విభాగం నుండి 15శాతం సిబ్బందిని తొలగించనున్నట్లు సంస్థ ప్రకటించింది. హెచ్‌ఆర్ యూనిట్‌పై తీవ్రంగా ప్రభావం



పడనుందని, అయితే ఇతర విభాగాల్లో కూడా ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఫార్చ్యూన్ ఉదహరించిన పలు వర్గాలు తెలిపాయి. ఇటీవల కంపెనీ కన్స్యూమర్ డివైసెస్ గ్రూప్, వండరీ పాడ్‌కాస్ట్ విభాగం మరియు అమెజాన్ వెబ్ సర్వీసెస్ నుండి కొద్దిమంది ఉద్యోగులను తొలగించిన కొన్ని నెలల అనంతరం ఈ చర్య వచ్చింది. అయితే సంస్థ ఎప్పుడు, ఎంత మంది ఉద్యోగులను తొలగించనుంది అన్న వివరాలపై స్పష్టత లేదు. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోసం అమెజాన్ వందకోట్లకు పైగా ఖర్చు చేయడంతో ఈ తొలగింపులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది కంపెనీ 100 బిలియన్ డాలర్లకు పైగా మూలధన పెట్టుబడుల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది. దీనిలో అత్యధిక భాగం ఎఐ మౌలిక సదుపాయాల కోసం వినియోగించనుంది.

# రూపాయి చారిత్రాత్మక పతనం

డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.

# ధరలకు బ్రేక్.. కొనుగోళ్ల జోరు

గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ
ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్
సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు
శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం న్యూఢిల్లీ:
ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన
మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి
నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల
వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి
కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె
ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో
అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన
గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ
ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్
సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు
శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం

న్యూఢిల్లీ:

ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన దశలో ప్రముఖ వార్తా సంస్థ పిటిఐకి ఆర్థిక మంత్రి శనివారం ఇంటర్వ్యూ ఇచ్చారు. నిత్యావసర సరుకులు , విలాస సరుకులు, ఎలక్ట్రానిక్ సామాగ్రి ఈ విధంగా అనేక వినిమయ వస్తువు జిఎస్‌టి మార్పులను సంతరించుకుంటుంది. ఇంటింటికి గడపగడపకు దీని ప్రభావం కనబడుతుంది. పైగా తలసరి వినియోగం ఇనుమడిస్తుంది. దీనితో దేశ ఆర్థిక రంగం మరింత బలోపేతం అవుతుందన్నారు. సరుకుల కొనుగోళ్ల శక్తి పెరగడం అనేది భారతీయ విస్తృత మార్కెట్‌కు ఉపకరించే అంశం అవుతుందన్నారు. సఖి లాంటి ఫ్యామిలీ మూవీ 'డ్యూడ్' మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు కెరీర్ మార్గదర్శకత్వం బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జీవిత బీమా పాలసీలు ప్రయాణ బీమా ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ క్రీడా పరికరాలు వార్తా సేవ ఈ-పేపర్ చందా ఈ-పేపరు చందా త్వరలోనే ప్రజల నెలవారి బడ్జెట్ గతంతో పోల్చుకుంటే సవ్యమైన దిశలో ఉంటుందన్నారు. సరుకులు సేవల పన్ను (జిఎస్‌టి) రేట్ల తగ్గింపు ద్వారా ధరలు తగ్గేలా చూసేందుకు తాను వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఇటువంటి తగ్గింపులకు పరిశ్రమలు కూడా ఆసక్తి చూపడం మరో మంచి పరిణామమని చెప్పక తప్పదని వెల్లడించారు. ఉత్పత్తిదార్ల తక్షణ స్పందనను ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంటుందన్నారు. జిఎస్‌టి మార్పుల నిర్ణయం కొద్ది రోజులకే కార్ల తయారీదార్లు మొదలుకుంటే ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు, పాదరక్షల , నగలు వజ్రాల బ్రాండ్ల వరకూ తమ ధరలలో గణనీయ తగ్గింపు ప్రకటించాయని, ఇది అనూహ్యమని వివరించారు. నూతన రేట్ల అమలు స్థాయిలో మరెన్నో సరుకుల ధరలు భారీ స్థాయిలోనే తగ్గుతాయని తెలిపారు. ఇది పండుగల సీజన్‌కు ముందస్తు పండుగ అవుతుందన్నారు. ఒకే రకమైన చిత్రాల్ని చేయడం ఇష్టం ఉండదు... పాలు, బ్రెడ్డు, పన్నీరుపై పన్ను ఉండదు సంస్కరణల్లో భాగంగా ఇకపై పాలు బన్నులు, పన్నీరు వంటి వాటిపై ఎటువంటి జిఎస్‌టి భారం ఉండదు. అన్ని అంశాలను సరైన రీతిలో పరిశీలించుకుని, క్రమపద్ధతిలో ప్రజల అవసరాలను, మా ర్కెట్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే ఈ మార్పులు చేసినట్లు సీతారామన్ చెప్పారు. సవ్యమైన సమీక్షల ఈ బృహత్తర కార్యక్రమంతో ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని వివరించారు. త గ్గుదలతో శ్లాబ్‌ల శాస్త్రీయతతో ప్రజల వద్ద మరిం త డబ్బు ఆడే పరిస్థితి ఏర్పడుతుంది. ఇంతకు ముందు ఓ వందరూపాయలతో మార్కెట్‌కు వెళ్లి కొనుక్కున్న సరుకులను ఇప్పుడు అదే వందతో తెచ్చుకునే సరుకులను సరిపోల్చుకోవచ్చునని చెప్పారు. ఇంతకు ముందుతో పోలిస్తే ఒక్కటిన్నర శాతం వరకూ ఎక్కువ మన బ్యాగుల్లోకి చేరుతాయన్నారు. ఇంతకు ముందు కొన్ని రకాల వస్తువులు , ప్రత్యేకించి ఆహార సరుకుల వర్గీకరణలో తలెత్తిన గందరగోళాన్ని ఇప్పుడు లేకుండా చేసినట్లు వివరించారు. ఇంతకు ముందు క్రీమ్‌బన్నులు 18 శాతం శ్లాబ్‌లో ఉండేవి. దీనిని ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చారు.




అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# ప్రభుత్వ రంగ బ్యాంకులు భేష్..

ఎంఎస్ఎంఇలకు మద్దతును పెంచాయి


రుణాల జారీలో ప్రయివేటు బ్యాంక్‌ల కంటే మెరుగు

ఆర్థిక సేవల కార్యదర్శి ప్రశంస

న్యూఢిల్లీ :

బ్యాంకింగ్ సేవలను అందించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అన్నారు. రుణాల వృద్ధిలో ప్రయివేటు రంగ బ్యాంక్‌ల కంటే ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు బాగా ముందంజలో ఉన్నాయని ప్రశంసించారు. రుణాల పరిశీలన, రుణ ప్రమాణాలు, ప్రాజెక్ట్ రుణాల పర్యవేక్షణలో పిఎస్‌బిలు భారీ వృద్ధిని సాధించాయన్నారు. బుధవారం జలంధర్‌లోని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎంఎస్ఎంఇ స్పోర్ట్స్ క్లస్టర్ శాఖను నాగరాజు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రభుత్వ బ్యాంకులు సామర్థ్యం, పారదర్శకత, విశ్వాసంపై దృష్టి సారించడం వల్ల వినియోగదారులు మళ్లీ వీటి వైపు ఆకర్షితులవుతున్నారు. భారత ఆర్థిక వృద్ధికి ముఖ్యమైన ఎంఎస్ఎంఇలు, స్టార్టప్‌లకు బ్యాంకులు మరింత మద్దతు అందించాలి." అని నాగరాజు కోరారు. ప్రతి కస్టమర్‌ను గౌరవంతో చూస్తూ, డిజిటల్ సేవలు సులభంగా, స్థిరంగా, అందరికీ అందుబాటులో ఉండేలా చూడలని సూచించారు. 'జలంధర్ క్రీడా పరిశ్రమ ఎంఎస్ఎంఇ అభివృద్ధి, ఆవిష్కరణ ప్రపంచ పోటీతత్వానికి ఒక ఉదాహరణ. ఈ కొత్త శాఖలు అందరినీ కలుపుకొని, రంగాల వారీగా వృద్ధిని ప్రోత్సహిస్తాయి. ఇవి ఔత్సాహికవేత్తలను బలోపేతం చేస్తాయి. ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. దేశ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచుతాయి." అని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎండి, సిఇఒ స్వరూప్ కుమార్ సాహా పేర్కొన్నారు.






ఈరోజు అనగా 14/03/2026 న మా చిన్ననాటి మిత్రుడు తొర్రూరు పట్టణ వాస్తవ్యులు శ్రీమతి శ్రీ కొండ్లె శ్రీలత –ఉపేందర్ దంపతుల ఏకైక పుత్రిక శ్రావ్య – విశ్వంత్ ల వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారు ఈ కార్యక్రమంలో మిత్రులు చిట్యాల వెంకన్న, బొమ్మన బోయిన కుమార్, యాకన్న, తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.



ఈరోజు అనగా 14/03/2026 న తొర్రూరు పట్టణ వాస్తవ్యులు శ్రీమతి శ్రీ వనపర్తి యాక లక్ష్మి. సమ్మయ్య దంపతుల కనిష్ట పుత్రిక మనీషా –సాయి కుమార్ ల వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారు మరియు బొమ్మన బోయిన కుమార్ గారు తదితరులు వధూవరులను ఆశీర్వదించడం జరిగింది



**ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలానికి చెందిన మొరం మల్లయ్య గారి మనవరాలు పెళ్లికి వెళ్లి నూతన వధువరులను ఆశీర్వదించిన తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ గారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు బొందయ్య .నేలకొండపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎనికె జనకిరామయ్య. తదితరులు ఉన్నారు**

# మిర్యాలగూడ మండలంలోని కేశవపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు ప్రారంభించిన..- శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి













అన్వేషనేత్రం ప్రతినిధి

ఈరోజు మిర్యాలగూడ మండలం కేశవపురం, రామోజీ తండా గ్రామంలోని లబ్ధిదారుల పలు నూతన ఇందిరమ్మ ఇళ్ళను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి –దీూ= గారు.మరియు మీూజ శంకర్ నాయక్ గా. రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు... ఈ సందర్భంగా లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు ప్రజా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.. ఈ సందర్భంగా మీూా –దీూ= గారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనా రెండున్నర సంవత్సరాలలో మన మిర్యాలగూడ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేద కుటుంబాల సొంత ఇంటి కలను నెరవేర్చాము అని అన్నారు.. అతిత్వరలోనే మిర్యాలగూడ పట్టణంలో కూడా 2500 ఇళ్లకు శ్రీకారం చుట్టబోతున్నాము అని అన్నారు.. గత ప్రభుత్వంలో పేద ప్రజల సంక్షేమం పక్కకు పెట్టి కమిషన్ ల కోసం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది అని అన్నారు.. ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలకు సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక సంక్షేమాలను పేద ప్రజలకు అందించి వారి అందరి ఆశీస్సులతో మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో, నిన్న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి నిరాజనాలు పలికి అధిక స్థానాల్లో ఆశీర్వధించారు అని అన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ, మండల నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## హైదరాబాదులో జిల్లా అధ్యక్షుల సమావేశం.

.. ఈరోజు హైదరాబాదులో దళితుల సమస్యలపై తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులతో రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ముఖ్యఅతిథిగా హాజరైన ఈ సమావేశం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ సభాధ్యక్షుత వహించినారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూషి మహేష్ మాదిగ గారు మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన హైదరాబాద్ లో వీ=ూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇందిరాపార్క్ ధర్నాను వేలాది మందితో విజయవంతం చేయడంలో యాదాద్రి భువనగిరి జిల్లా ముందు వరుసలో ఉంటుందని రాష్ట్ర కమిటీకి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చినటువంటి హామీ అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇచ్చేంతవరకు అన్ని మండల కేంద్రాలలో మరియు జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడతామని పిలునిచ్చారు ..దీనితోపాటు (వీ=ూ) తహసీల్దార్ ఆఫీస్ లలో ఉన్నటువంటి రైతు రికార్డ్



పుస్తకాలు చాలావరకు అందుబాటులో లేవని అవి ఎలా మాయమైనాయో తెలియడం లేదని,ఇవి ఆర్డీవో ఆఫీస్ లో కానీ, జిల్లా ఆఫీసులో కూడా లభ్యం కావడం లేదు. జిల్లాలోని కొన్ని మండలాలలో ప్రభుత్వం ఇచ్చినటువంటి ప్రభుత్వ భూములను ల్యాండ్ మాఫియా కు సంబంధించిన వారు అన్యాక్రాంతం చేసినట్లు మాదృష్టికి వచ్చింది. వాటి వివరాలు పూర్తిస్థాయిలో తెలుసుకొని కలెక్టర్ గారి దృష్టికి తీసుకుపోతామని అన్నారు మాయమైన భూ రికార్డులు ఎవరి పిరియదులో కనబడకుండా పోయాయో అప్పుడు పనిచేసిన వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలను ప్రభుత్వం తీసుకునేంతవరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టి బాధితులకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని రాష్ట్ర కమిటీకి హామీ ఇచ్చారు.


## గృహ కార్మికుల కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలి

**సూర్యాపేట, మార్చ్ 14, అన్వేషనేత్రం :**

గృహ కార్మికుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలి అని గృహ కార్మికుల యూనియన్ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ కాస అనసూర్య ప్రభుత్వని డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నెంబర్ 2 స్కూలు వద్ద పార్కులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 11 లక్షల మంది గృహ కార్మికులు, సూర్యాపేటలో 2000 పైగా గృహ కార్మికులు ఉన్నారని అన్నారు. వారికి సరైన జీతం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గృహ కార్మిక మహిళలకు సామాజిక భద్రత కూడా లేదు అని అన్నారు. గృహ కార్మికులకు సరైన గుర్తింపు, గౌరవం కావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం గృహ కార్మికులు అందరూ కలిసి ర్యాలీగా వెళ్లి సీఎం రేవంత్ రెడ్డికి పోస్టు కార్డ్స్ ను పంపించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు నీలిమ, ఉపాధ్యక్షురాలు పాల్వాయి సుహాసిని, సెక్రటరీ నిమ్మల దివ్య, జాయింట్ సెక్రెటరీ ఎన్ లక్ష్మి, కోశాధికారి ఎన్ భావన, గృహ కార్మిక సభ్యులు నిర్మల, జానకి, అరుణ, ఉప్పమ్మ, ప్రసన్న, ప్రమీల, రాములమ్మ పాల్గొన్నారు.














# నూతన వధూవరులను ఆశీర్వదించిన., నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం





హైదరాబాద్ :-అన్వేషనేత్రం ప్రతినిధి

పెద్దఅంబర్ పేట లో జరిగిన చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన కందిమల్ల శిశు పాల్ రెడ్డి కుమారుడి వివాహానికి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన., గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు

# రఘునందన్ గారి కుమారుడి వివాహా రిసెప్షన్



హైదరాబాద్ :-అన్వేషనేత్రం ప్రతినిధి

హయత్ నగర్ లో జరిగిన డాక్టర్ రాపోలు రఘునందన్ గారి కుమారుడి వివాహా రిసెప్షన్ కి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన., గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు

# 4 లేన్ రహదారిగా అభివృద్ధి







హయత్ నగర్:-అన్వేషనేత్రం ప్రతినిధి

హయత్ నగర్ సాయిబాబా టెంపుల్ (తొర్రూర్ ఎక్స్ రోడ్) నుండి జీ స్కూల్ వరకు సుమారు రూ.10 కోట్ల అంచనా వ్యయంతో 2 లేన్ రహదారిని 4 లేన్ రహదారిగా అభివృద్ధి చేసే పనులకు రాష్ట్ర రోడ్లుడభవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు..ఈ రహదారి విస్తరణతో ప్రాంతీయ రవాణా సౌకర్యాలు మెరుగుపడి,ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రజలకు సురక్షితమైన మరియు వేగవంతమైన ప్రయాణ సౌలభ్యం కలగనుంది..నగర అభివృద్ధికి అనుగుణంగా మౌలిక వసతులను బలోపేతం చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు..

# నూతన వధూవరులను ఆశీర్వదించిన., గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు












:-అన్వేషనేత్రం ప్రతినిధి

1).నకిరేకల్ మండలం నర్సింహపురం గ్రామ మాజీ సర్పంచ్ మాలె పవన్ రెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..
2).కేతేపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన ఉయ్యాల మంగమ్మ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..
3).నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని బాబసాహెబ్ గూడెం కి చెందిన భూపాతి వెంకటనారాయణ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..
4).నకిరేకల్ పట్టణానికి చెందిన గడోజు ఆచారి కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..



# పందిరి రమేష్ గారి జన్మదినం







నకిరేకల్ నియోజకవర్గం :- అన్వేషనేత్రం ప్రతినిధి

చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ పందిరి గీత గారి భర్త పందిరి రమేష్ గారి జన్మదినం సందర్భంగా శాలువాతో సత్కరించి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారుఈ సందర్భంగా రమేష్ గారు ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.







# ఏప్రిల్ 14న బ్లూ బ్లాక్ గ్రీన్ కవాతు :డాక్టర్ పిడమర్తి రవి

## మహనీయుల ఉత్సవాల కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా కొండల శ్రీనాథ్

## విద్యార్థి కన్వీనర్ గా బోరెల్లి సురేష్





అన్వేషనేత్రం ప్రతినిధి

ఏప్రిల్ 14న 3 డిమాండ్స్ తో బ్లూ బ్లాక్ గ్రీన్ షర్ట్స్ కవాతు మరియు సభ నిర్వహిస్తామని మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చీఫ్ పాటర్న్ పిడమర్తి రవి, పాట్రన్ సురేందర్ సన్నీ తెలిపారు .ఏప్రిల్ 14న సాయంత్రం నాలుగు గంటల నుండి బషీర్బాగ్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు వేలాది మందితో ర్యాలీ ఉంటుందని అన్నారు.ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశం తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు 250 గజాల ఇవ్వాలని ఎస్సీలకు 20% బీసీలకు 42% ముస్లిం కు గిరిజనులకు 12 శాతం ఇవ్వాలని కోరుతున్నారు సందర్భంగా ఉత్సవాల జయంతి కంపెనీ ప్రకటిస్తున్నాం మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్గా కొండల శ్రీనాథ్ రావు అధ్యక్షుడిగా ఎండి రహీం కన్వీనర్ గా చందు నాయక్ మహిళా చైర్మన్ గా కోట ఉషారాణి కన్వీనర్గా వరలక్ష్మి విద్యార్థి జేఏసీ చైర్మన్గా బోరెల్లి సురేష్ కన్వీనర్గా జోగు గణేష్ యూత్ కన్వీనర్ గా నక్క మహేష్ అధ్యక్షునిగా రింగు రాంబాబు నియమిస్తున్నాం రాష్ట్ర కన్వీనర్లుగా రాజు వికారాబాద్ నక్క రమేష్ పెద్దపల్లి సంపత్ సిటీ కన్వీనర్ గా జెర్రీపోతుల సాయన్న, కో కన్వీనర్లుగా పాలడుగు రమేష్, డాక్టర్ బొమ్మెర స్టాలిన్ మాడుగుల శివ, పిడమర్తి రాంబాబు, దేవరకొండ నరేష్,

## ఒక మంచి నిర్ణయం

అన్వేషనేత్రం ప్రతినిధి



రాబోయే రోజుల్లో కొన్ని రోజుల్లో మన 5వ వార్డు ఇస్లావత్ సరోజ నేవుల నాయక్ గారి వార్డులో రోడ్డు పడుతుంది కావున ఈ యొక్క ఆదేశాలతో మన సర్పంచ్ ఇస్లావత్ బుజ్జి నాగన్న గారికి తెలియజేసిన యువ నాయకుడు ఇస్లావత్ కళ్యాణ్ నాయక్ గారు ఇది ఒక మంచి నిర్ణయం అని తెలిపారు అదే కొన్ని రోజుల్లో రోడ్డు కార్యక్రమం స్టార్ట్ అయిపోతుంది ఆ రోడ్డుని సెక్షన్ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ గారు మరియు పాల్వాయి వెంకట్ రెడ్డి




టిపిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గా శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గారి ప్రమాణస్వీకార కార్యక్రమం సందర్భంగా... కూకట్ పల్లి ూవీజ చైర్మన్ శ్రీమతి కొండకింది పుష్పారెడ్డి గారి ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం మహిళా నాయకురాలు గాంధీ భవన్ కు చేరుటకు, బాలానగర్ లోని "గడ్డి చేను" వద్ద బస్సు ఏర్పాటు చెయడం జరుగుతుంది, కావున తమరందరూ ఉదయం 8:00 గంటల వరకు, గడ్డి చేను వద్దకు రాగలరు...




జనగామలో ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు పాల్గొన్నారు. పశువుల ఆరోగ్యం కాపాడుకోవడం చాలా ముఖ్యమని, అంటువ్యాధులు సోకకుండా చర్యలు తీసుకోవాలని రైతులకు సూచించారు. రైతులు వ్యవసాయంతో పాటు పశుపోషణను ఆదాయ మార్గంగా చూడాలని సూచించారు.



ఈరోజు అనగా 14/03/2026 న తొర్రూరు మండలం కశీటాయపాలెం గ్రామ వాస్తవ్యులు శ్రీమతి శ్రీ పల్లె సంధ్య -కుమారస్వామి దంపతుల ప్రథమ పుత్రిక తులసి కళ్యాణి -ప్రదీప్ ల వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన తొర్రూర్ మాజీ సర్పంచ్ 6వ వార్డ్ కౌన్సిలర్ పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీమతి శ్రీ పెదగాని కళావతి సోమన్న దంపతులు మరియు బొమ్మన బోయిన కుమార్ తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది









RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట



# ఐపీఎల్ 2026 వాయిదాకే బీసీసీఐ మొగ్గు!

### ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం ప్రభావం

ఇండియన్ ప్రీమియర్ లీగ్ అభిమానులకు బ్యాడ్ న్యూస్! ఇరాన్ – ఇజ్రాయెల్ దేశాల యుద్ధం వల్ల ఇప్పుడు ఐపీఎల్ అర్ధాంతరంగా ఆగిపోయే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. పశ్చిమాసియాలోని యుద్ధం కారణంగా భారతదేశంలో ఇప్పుడు అనేక అవాంతరాలు ఏర్పడనున్నాయి. ఇప్పటికే గ్యాస్, ఇంధనం కొరత ఏర్పడం సహా ఇప్పుడు పరోక్షంగా అవి దేశంలోని వివిధ కార్యకలాపాలపై ప్రభావం చూపనున్నాయి. ఈ క్రమంలో ఐపీఎల్ వాయిదా పడొచ్చనే వార్తలపై భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఓ బిగ్ అప్‌డేట్ ఇచ్చింది. ఐపీఎల్ సరికొత్త సీజన్ 2026 మ్యాచ్‌ల షెడ్యూల్‌ను బీసీసీఐ తాజాగా విడుదల చేసింది. ఇందులో టోర్నీలోని అన్ని మ్యాచ్‌లను కాకుండా కేవలం 20 మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూల్ విడుదల చేయడం వల్ల అభిమానుల్లో అనేక రకాల పుకార్లకు తావిచ్చినట్లు అయ్యింది. ఐపీఎల్ 2026 టోర్నీ మార్చి 28న ఘనంగా ప్రారంభం కానుంది. కానీ, మరోవైపు ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం తీవ్రరూపం దాల్చడం వల్ల ఐపీఎల్ సకాలంలో ప్రారంభం అవుతుందా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎందుకంటే యుద్ధ ప్రభావం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెటర్లు ఐపీఎల్‌లో పాల్గొనేందుకు అనేక సవాళ్లు ఎదుర్కొనే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. యుద్ధం కారణంగా ఇటీవలే టీ20 ప్రపంచకప్‌లో పాల్గొనేందుకు వచ్చిన వెస్టిండీస్, సౌతాఫ్రికా జట్లు రోజుల తరబడి భారతదేశంలోనే చిక్కుకుపోయారు. ఇప్పుడు తాజాగా స్వదేశానికి బయలుదేరారు. అంతేకాకుండా గ్యాస్ కొరత కారణంగా ప్రధాన నగరాల్లోని హోటళ్లు మూసివేత దిశగా పయనిస్తున్నాయి. అయితే భారతదేశంలో యుద్ధం ముప్పు తక్కువగా ఉన్నా.. విదేశాల నుంచి వచ్చే క్రికెటర్లు ప్రయాణ కష్టాలు.. యుద్ధం ఇలాగే కొనసాగితే హోటల్ కష్టాలు ఎదుర్కోక తప్పదనే వార్తలు వినిపిస్తున్నాయి. ఐపీఎల్ ఆగిపోతుందనే వార్తలపై భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా స్పందించారు. ఇప్పటికే ప్రకటించిన మార్చి 28 తేదీన ఐపీఎల్ ప్రారంభం అవుతుందని ఆయన ధ్రువీకరించారు. టోర్నీకి సంబంధించిన 20 మ్యాచ్‌ల షెడ్యూల్ విడుదల అయ్యిందని.. మిగిలిన మ్యాచ్‌లను రాబోయే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం విడుదల చేసే తేదీలను బట్టి మిగిలిన టోర్నీ షెడ్యూల్‌ను నిర్ణయిస్తామని రాజీవ్ శుక్లా స్పష్టం చేశారు.

# తొలి పోరులో బెంగళూరుతో హైదరాబాద్ ఢీ!

### ఐపీఎల్ 2026 సమరానికి షెడ్యూల్ ఖరారు

### డిఫెండింగ్ ఛాంపియన్‌తోనే ఆరంభం

### బెంగళూరు వేదికపై కొనసాగుతున్న సస్పెన్స్

క్రికెట్ ప్రేమికులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్‌కు నగారా మోగింది. టాటా ఐపీఎల్ 2026 తొలి దశ షెడ్యూల్‌ను బీసీసీఐ బుధవారం విడుదల చేసింది. మార్చి 28 నుండి ఏప్రిల్ 12 వరకు జరగనున్న మొదటి దశలో మొత్తం 20 మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. మూడు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున ఎన్నికల తేదీలు ప్రకటించిన తర్వాతే ఐపీఎల్ పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేస్తామని బోర్డు ప్రకటించింది. మార్చి 28న బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియం వేదికగా జరగనున్న ఆరంభ వేడుకల అనంతరం తొలి పోరు ప్రారంభం కానుంది. డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , మాజీ ఛాంపియన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తొలి మ్యాచ్‌లో తలపడనున్నాయి. సొంత గడ్డపై ఆర్‌సీబీ బోణీ కొట్టాలని చూస్తుండగా, హైదరాబాద్ తమ సత్తా చాటేందుకు సిద్ధమైంది. మరుసటి రోజు ఆదివారం ముంబైలోని వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు ఢీకొంటాయి. తొలి దశలో మొత్తం నాలుగు డబుల్ హెడర్ అంటే రోజుకు రెండు మ్యాచ్‌లు మ్యాచ్‌లు ఉన్నాయి. మధ్యాహ్నం మ్యాచ్‌లు 3:30 గంటలకు, రాత్రి మ్యాచ్‌లు 7:30 గంటలకు ప్రారంభమవుతాయి. ఏప్రిల్ 4న సీజన్‌లో తొలి డబుల్ హెడర్ జరగనుంది. ఆ రోజు మధ్యాహ్నం ఢిల్లీ వర్సెస్ ముంబై, రాత్రి గుజరాత్ టైటాన్స్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్‌లు జరగనున్నాయి.

# అర్ష్‌దీప్ సింగ్‌ను వెనకేసుకొచ్చిన గంభీర్..!

టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్ మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్ మరియు మిచెల్ మధ్య జరిగిన వాగ్వాదంపై టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. అర్ష్‌దీప్ సింగ్.. మిచెల్‌కు క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదన్నాడు గంభీర్. మార్చి 8వ తేదీ, ఆదివారం రోజున అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య టీ20 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఇన్నింగ్స్ 11వ ఓవర్‌ను.. భారత పేసర్ అర్ష్‌దీప్ సింగ్ వేశాడు. అప్పుడు క్రీజ్‌లో న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ ఉన్నాడు. ఇక అర్ష్‌దీప్ సింగ్ వేసిన రెండు బంతులను వరుసగా డారిల్ మిచెల్ సిక్సర్లుగా మలిచాడు. దీంతో అర్ష్‌దీప్ తీవ్ర అసహనానికి గురయ్యాడు. ఆ తరువాత వేసిన మూడవ బంతిని మిచెల్ షాట్ ఆడగా.. బాల్‌ను అర్ష్‌దీప్ ఆపాడు. వెంటనే బాల్‌ను వికెట్ల పైకి విసరకుండా మిచెల్ పైకి విసిరాడు. దీనిపై మిచెల్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఏంటి అన్నట్లుగా అర్ష్‌దీప్ సింగ్‌ను ప్రశ్నించాడు. అర్ష్‌దీప్ మాత్రం ఏమీ పట్టించుకోకుండా, కనీసం క్షమాపణ చెప్పకుండా తిరిగి తరువాత బంతిని వేసేందుకు వెళ్లిపోయాడు. అయితే.. టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాత్రం డారిల్ మిచెల్ వద్దకు వెళ్లి అతడికి సర్దిచెప్పాడు. అంపైర్ నచ్చజెప్పడంతో ఓవర్ పూర్తి కాగానే మిచెల్‌కు అర్ష్‌దీప్ సింగ్ క్షమాపణ చెప్పాడు. తాను కావాలని బంతిని విసరలేదని, బాల్ స్వింగ్ అయి మిచెల్‌ను తాకిందని, ఇందుకు అతడికి సారీ చెప్పినట్లు మ్యాచ్ అనంతరం అర్ష్‌దీప్ సింగ్ చెప్పాడు. అయితే ఈ విషయంపై టీమిండియా హెడ్ కోడ్ గౌతమ్ గంభీర్ మాట్లాడుతూ.. దేశం కోసం ఆడేటప్పుడు ఆటగాళ్లు దూకుడుగా ఉండటం సహజమని అన్నారు. వరుసగా రెండు సిక్సర్లు కొట్టినప్పుడు బౌలర్ నుంచి ప్రతిస్పందన రావడం సాధారణమని.. క్షమాపణ చెప్పకపోయినా ఎలాంటి సమస్య ఉండదని గంభీర్ అభిప్రాయపడ్డారు. అలాగే గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగేవని, అయితే ఇప్పుడు సోషల్ మీడియా కారణంగా ప్రతి చిన్న విషయం కూడా పెద్దగా మారుతోందని గంభీర్ వ్యాఖ్యానించారు. ఇక ఈ ఘటన తర్వాత ఐసీసీ (ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్) అర్ష్‌దీప్ సింగ్‌పై మ్యాచ్ ఫీజులో 15 శాతం జరిమానా విధించింది. అదేవిధంగా ఒక డీమెరిట్ పాయింట్ కూడా ఇచ్చింది. అయితే గత 24 నెలల్లో ఇది మొదటి తప్పు కావడంతో అతనిపై పెద్ద శిక్ష విధించలేదు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA



# సుడిగాలి సుధీర్ ..మూవీ గోట్

ప్రముఖ హాస్య కథానాయకుడు సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం గోట్. గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్స్ అనేది ఉపశీర్షిక. దివ్యభారతి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి వేదవ్యాస్ దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ అండ్ జైష్ణవ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ళ నిర్మాత. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం తాజాగా విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాను మార్చి 26న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయబోతున్నట్లు తెలిపింది. త్వరలోనే ఈ చిత్రం నుంచి ట్రైలర్‌ను కూడా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా గురించి నిర్మాత మాట్లాడుతూ.. ప్రస్తుతం గోట్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఖర్చు విషయంలో ఎక్కడా రాజీపడకుండా చాలా రిచ్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. టెక్నికల్‌గా కూడా చిత్రం ఉన్నతస్థాయిలో వుంటుంది. సుడిగాలి సుధీర్ కెరీర్‌లో ఈ చిత్రం మైల్‌స్టోన్‌గా నిలువబోతుంది. సినిమా ఆద్యంతం ప్రతి ఫ్రేమ్ ఎంతో అద్భుతంగా ఉంటుంది. పూర్తి కమర్షియల్ అంశాలతో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో నేటి యువతను ఆలోచింపజేసే ఓ మంచి విషయం కూడా దాగి ఉంటుందని. తప్పకుండా ఈ చిత్రం అందర్నీ అలరిస్తుందనే నమ్మకం ఉందని నిర్మాత అన్నారు. సుడిగాలి సుధీర్, దివ్యభారతి, సర్వధమన్ బెనర్జీ, నితిన్ ప్రసన్న, బ్రహ్మాజీ, పృథ్వీ, ఆడుకాలం నరేష్, రాజేంద్రన్, ఆనంద్ రామరాజ్, చమ్మక్ చంద్ర, పమ్మీ సాయి, నవీన్ నేని, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: లియోన్ జేమ్స్, నేపథ్య సంగీతం: మణిశర్మ, డీఓపీ: రసూల్ ఎల్లోర్, ఆడిషనల్ డీఓపీ: సన్నీ కూరపాటి, ఎడిటర్: విజయ్ ముక్తవరపు, ప్రొడక్షన్ డిజైనర్ : రాజీవ్ నాయర్, , కో ప్రొడ్యూసర్: సమైరా రెడ్డి.ఎన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్: ప్రసూన మండవ, దర్శకత్వం: వేదవ్యాస్, నిర్మాత: చంద్రశేఖర్ మొగుళ్ళ



# త్రిష, విజయ్‌లది వ్యక్తిగత వ్యవహారం

### నటి ఖుష్బూ కామెంట్

తమిళ స్టార్ నటుడు, తమిళ వెట్రీ కళగం అధినేత విజయ్ మరియు హీరోయిన్ త్రిషల వ్యక్తిగత జీవితంపై నటి, రాజకీయ నాయకురాలు ఖుష్బూ సుందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఇటీవల చెన్నైలో జరిగిన ఒక వివాహ రిసెప్షన్‌కు విజయ్ త్రిష కలిసి ఒకే కారులో రావడం సోషల్ మీడియాలో పెద్ద దుమారం రేపిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా విజయ్ భార్య సంగీత విడాకుల కోసం కోర్టును ఆశ్రయించారనే వార్తల మధ్య వీరిద్దరూ కలిసి కనిపించడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ వివాదంపై ఖుష్బూ స్పందిస్తూ.. ఇది పూర్తిగా వారి వ్యక్తిగత విషయమని, దానిని భూతద్దంలో చూడాల్సిన అవసరం లేదని పేర్కొంది. విజయ్, త్రిషల వ్యవహారంతో సామాన్య ప్రజలకు ఏం సంబంధం ఉంటుందో తనకు అర్థం కావడం లేదని.. అది వారి పర్సనల్ లైఫ్ అని, దానిని గౌరవించాలని సూచించింది. విజయ్ ప్రస్తుతం రాజకీయాల్లో చురుగ్గా ఉన్న నేపథ్యంలో ఈ వివాదం ఆయన ఇమేజ్‌పై ప్రభావం చూపుతుందా? అని అడగ్గా.. ప్రజలు చాలా తెలివైన వారు. ఎవరికి ఓటు వేయాలో వారికి తెలుసు. వ్యక్తిగత జీవితాన్ని రాజకీయాలతో ముడిపెట్టడం సరికాదు అని తెలిపింది. నటులైనా, రాజకీయ నాయకులైనా వారు కూడా మనలాగే సాధారణ మనుషులని, వారి ప్రైవసీని దెబ్బతీయడం సరికాదని ఈ సందర్భంగా ఖుష్బూ చెప్పుకొచ్చింది.

# నాలుగేళ్ల వివాహ బంధానికి చెల్లుచీటి



నటి హన్సిక తన భర్త నుంచి విడాకులు తీసుకుని,. నాలుగేళ్ల వివాహబంధానికి ముగింపు పలికారు విడాకుల అనంతరం ఆమె తాజాగా సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. పంజాబీ పదం 'చార్దీ కలా..' అని రాశారు. ఎప్పుడూ ఉత్సాహంతో ముందుకుసాగాలని.. ప్రతికూల పరిస్థితుల్లోనూ ఆశను కోల్పోవద్దని దీని అర్థం. 2022 డిసెంబర్‌లో సోహైల్-హన్సిక వివాహం చేసుకున్నారు. వీరి వివాహాన్ని 'లవ్ షాదీ డ్రామా' అనే పేరుతో డాక్యుమెంటరీ సిరీస్‌గా కూడా విడుదల చేశారు. గతేడాది ఆగస్టులో ఆమె సోషల్ మీడియాలో పెళ్లి ఫొటోలు డిలీట్ చేయడంతో విడాకుల రూమర్స్ మొదలయ్యాయి. మార్చి 11న వీరికి కోర్టు విడాకులు మంజూరుచేసింది. టాలీవుడ్, కోలీవుడ్ ప్రేక్షకులను తన అందం, నటనతో అలరించిన ప్రముఖ నటి హన్సిక మోత్వాని వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్త నెట్టింట ఎంతగా వైరల్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సోహైల్ కతూరియాని ప్రేమించి పెళ్లి చేసుకున్న హన్సిక అతనికి విడాకులు ఇచ్చినట్టు జోరుగా ప్రచారం సాగింది. కొంతకాలంగా ఈ జంట మధ్య విభేదాలు ఉన్నాయని ప్రచారం జరుగుతుండగా, ముంబైలోని బాంద్రా కోర్టు వీరి విడాకులను ఖరారు చేసిందని కొన్ని మీడియా వర్గాల్లో వార్తలు వెలువడ్డాయి. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434